# పంచుకోలేనిది



పోస్ట్ అన్న కేకతో ఈ లోకంలోకి వచ్చింది గీత. టైము చూస్తే 12 గం.లు 'అప్పుడే ఆయన ఆఫీసుకెళ్ళి రెండు గంటలయిందా!' అనుకుంటూ ముందు గదిలోకి వచ్చి తలుపుతీసి ఉత్తరం అందుకుంది

ఆయనకెవరో వ్రాశారు. ఎవరై ఉంటారబ్బా ఆలోచిస్తూ ఫ్రమ్ అడ్రస్ చూసి ఉలిక్కిపడింది గీత 'రాధ' ఎవరీ రాధ? ఆయన పెళ్ళిలో తనకి పరిచయం చేసిన బంధువుల అమ్మాయిల్లో ఈ పేరుగల వాళ్ళెవరూ లేరే! ఉత్తరం విప్పి చదివితే... కాని ఆమెలోని సంస్కారం అందుకు అడ్డుపడింది. ఎప్పుడెప్పుడు సాయంత్రం అవుతుందా, ఎప్పుడు భర్త వస్తాడా అని ఎదురుచూస్తూ భారంగా కాలం గడిపింది.

వాళ్ళకి పెళ్ళయి ఇంకా నెలయినా కాలేదు. హనీమూన్ ముగించుకుని వచ్చి నాల్రోజుల క్రితమే కొత్తగా కాపురం పెట్టారు. నిన్నటి నుంచే అతడు ఆఫీసు కెళుతున్నాడు. తనతో పెళ్ళికి పూర్వం 'ఆమె'తో పరిచయమున్నదేమో ఆలోచనల్లో మునిగిన గీత తలుపు చప్పుడుకి ఈ లోకంలోకి వచ్చింది. మెల్లిగా వెళ్ళి తలుపు తీసింది. "హాయ్ గీతా డార్లింగ్" అంటూ ఎన్నో యుగాలయినట్లు ఆమెనమాంతం కౌగిలించుకోబోయాడు విశ్వనాథం. అతన్ని తప్పించుకుంటూ, అతని వంకే చూస్తూ, ముఖంలో ఏ భావం వ్యక్తం చేయకుండా "ఎవరో రాధట. మీకు ఉత్తరం వ్రాసింది" అంది "వ్హాట్? రాధ దగ్గిరనుంచా. ఏదీ ఉత్తరం?" అంటూన్న విశ్వం కళ్ళల్లోకి చూస్తూ "స్నేహితురాలు కాకపోతే ఆ కళ్ళల్లో అంత మెరుపు కనిపిస్తుంది" అనుకుంటూ ఉత్తరం తెచ్చి ఇచ్చింది.

ఆత్రంగా ఉత్తరం విప్పి, గబగబా చదువుతున్న అతన్ని వదలి కాఫీ తేవడానికి లోపలికి వెళ్ళింది గీత. కాఫీ కప్పు చేతి కందిస్తూ "ఏం వ్రాసిందేమిటి మీ స్నేహితురాలు" కించిత్తు అసూయ ధ్వనించిందా గొంతులో. భార్య గొంతులోని మార్పుని గమనించిన విశ్వనాథం "నిజం చెప్పాలా? వద్దా?" అని కాస్సేపు తటపటాయించాడు. "రహస్యాలుంటే చెప్పొద్దులెండి" అంటూ మూతి ముడుచుకుని కాఫీ కప్పుతో లోపలికెళ్ళిపోయింది గీత. విశ్వనాథం ఏదో ఆలోచిస్తూ అలా నిలాసేపు ఉండిపోయాడు.

మెత్తటి పరుపుమీద పడుకున్నా ముళ్ళకంచె మీదున్నట్లుంది గీతకి. ఆమె మనస్సునా ఉత్తరం తొలిచేస్తోంది. "ఆ ఉత్తరంలో ఏం ఉంది? తన భర్తకి తన దగ్గిర కూడా రహస్యాలుంటాయా? కేవలం స్నేహితురాలయితే ఆ ఉత్తరం తనకీ చదివి వినిపించవచ్చుగా. దాన్ని కనీసం బల్లమీదన్నా పెట్టకుండా, భద్రంగా గుండెల్లో దాచుకుంటున్నట్లు, చొక్కా జేబులో పెట్టుకోవడం చూస్తే అది ఉత్తుత్తి స్నేహితురాలు వ్రాసిన ఉత్తరమై ఉండదు. ప్రాణమిత్రురాలో, అంతకంటే రెండాకులు ఎక్కువైన అప్సరాలో వ్రాసి ఉంటుంది. కనీసం ఉత్తరంలోని విషయాలైనా చెప్పొచ్చుగా... రకరకాల ఆలోచనలు మనసును ముసిరేస్తుంటే గీతకారాత్రి శివరాత్రే అయింది.

ఆ కవరందుకుంది. చదవాలా? వద్దా? కాస్సేపు అలా కవరు వంకే చూస్తూ ఆలోచించింది. బుద్ధిని మనస్సు జయించేసింది. కవరు విప్పింది. ముత్యాల్లాంటి అక్షరాల వెంట గీత కళ్ళు పరిగెడుతున్నాయి.

"డియర్ నాథ్,

నీ పెళ్ళి కార్డు అందింది. నీ పెళ్ళికి రాలేకపోయాను డియర్. సారీ. నేను నీ పెళ్ళికి రాలేనన్న విషయం నీకు తెలుసు. అందుకని ఆ విషయం వ్రాయడం అనవసరం. నీకు పెళ్ళయిపోయిందిగా. ఇక నేను గుర్తుండనేమో. నేనే గుర్తుండనప్పుడు నేనెందుకు రాలేకపోయానో గుర్తుంటుందా. పోన్లే ఆ సంగతలా ఉంచు. ఇంతకీ నీ శ్రీమతెలా ఉంటుంది. అందంగా ఉంటుందా? అయినా నా పిచ్చిగాని, అందంగా లేకపోతే నీవు పెళ్ళెందుకు చేసుకుంటావు.

మన సంగతి నీ ఆవిడతో చెప్పావా? నెలన్నా కాకుండానే అన్ని విషయాలు ఎలా చెప్పగలవులే. నెమ్మదిగా నన్ను నా పరోక్షంలో ఆమెకి పరిచయం చేయి. అప్పుడు నేను మీ ఇంటికి వస్తే మా ఇద్దరికీ ఇబ్బంది ఉండదు. సారీ నాథ్. నా ఉత్తరం మీ ఇద్దరికీ కలిగించిన క్షణకాలం విరహానికి

## సాధారణ ప్రచురణకుస్వీకరించిన కథ

> ఆ ఉత్తరంలో ఏం ఉంది? తన భర్తకి తన దగ్గిర కూడా రహస్యాలుంటాయా? కేవలం స్నేహితురాలయితే ఆ ఉత్తరం తనకి చదివి వినిపించ వచ్చుగా

...ఎప్పుడెప్పుడు ...ఇప్పట్లో ...డియర్. ఇక ...రాధ."

...ఎదురుచూస్తున్నట్లు ...ఉంది. ఇంతవరకు తన సర్వస్వం విశ్వనాథ్ సొంతమని, అతడు తన వాడని నమ్మిన తను, ఇప్పుడతన్ని ఇంకో స్త్రీతో పంచుకోవలసిందేనా? అన్నీ నరాలు పుట్టిపోతాయేమో అన్నంత బాధ. గుండెల్లో మంట. కడుపులో ఏదో దేవుతున్నట్టు ఒకటే వికారం. గుండెంతా ఖాళీగా అయిపోయి, హృదయమంతా వెలితిగా, ఏదో తెలియని బాధ.

తన జీవితంలో ఎంతయినా పరిపూర్ణమైన వైవాహిక జీవితం ఇంత విషాదాంతమయిందేమిటి? ఆ రాధకి మాత్రం బుద్ధి ఉండక్కర్లేదా? పెళ్ళికి పూర్వం తెలిసో తెలియకో ప్రేమించి ఉంటే ఉంటుంది, అయనకి పెళ్ళయిందని తెలిసి కూడా ఇంకా బరితెగించి ఉత్తరం వ్రాస్తుందా. అబ్బ పాపం! పని చేస్తుంది. తనకి సుఖం లేకపోయినా అతడు మాత్రం ఎందుకు సుఖపడాలి అనుకొని ఉంటుంది. ఆ స్థితిలో తనున్నా అలాగే చేసేదేమో. ఎవరికి తెలుసు? వాళ్ళ ప్రేమకి కులం అడ్డుగోడయి నిలిచిందా? పెళ్ళికానుకలు ఇవ్వలేని పేదరికమా కదా రాధ. ఆదర్శాలు వల్లించే యువకులంతా ఆచరణలోకి వచ్చేసరికి మొండి చెయ్యి చూపిస్తారేమో. ఆదర్శాలకు కట్టుబడి ఉండేవారు కోటికి ఒకరుంటారేమో.

"ఢన్... ఢన్... ఢన్... ఢన్..." ఎంత సేపట్నుంచి మోగుతోందో తలుపు. ఉలిక్కిపడింది గీత. "ఆ... ఆ... వస్తున్నా..." అంటూ చేతిలోని కవర్ని గబుక్కున అలమారపైకి విసిరేసి, అద్దంలో ముఖం చూసుకుని, తల సవరించుకుని తలుపు తీసింది గీత. ఎదురుగా భర్తతో పాటు అపరిచిత వ్యక్తిని చూసి, గబుక్కున లోపలికెళ్ళిపోయింది గీత.

"రారా... కూర్చో..." అంటూ అతనికి కుర్చీ చూపించి, బెడ్ రూంలోకి వెళ్ళాడు విశ్వం. "గీతా...." పరాయి వ్యక్తి ముందు బైటపడడం ఇష్టంలేక తప్పనిసరైలోపలికి వెళ్ళిందిగీత. "మాడు ఆ మొహం అదీ కడుక్కొని, కాస్త ఫ్రెష్‌గా తయారై ఏదైనా టిఫిన్ చేసి, కాఫీపెట్టు" మామూలుగా చెప్పినా అధికారం ధ్వనించిందా గొంతులో. ఆ ఉత్తరం చదువుతున్నట్లే నేను చూడలేదనుకున్నాడు కాబోలు. అమ్మగారు గ్రంథసాంగుడన్న విషయం నాకు తెలిసిపోయిందని తెలిస్తే, అప్పుడెలా ఉంటుందో ఆయనగారి మొహం" ఆలోచిస్తున్న గీత "గీతా..." అన్న పిలుపుతో ఈ లోకంలోకి వచ్చింది. యాంత్రికంగా అతడు చెప్పిన పనన్నీ చేసి, టిఫిన్ ప్లేట్లతో హాల్లోకి వచ్చింది. "ఏమ్మా! మావాడేమంటున్నాడు. ఆ.. ఏమంటాడులే, అనుకుంటావే అన్నీ అమర్చిపెట్టే పెళ్ళాం దొరికాక..." అంటూ విశ్వంవైపు తిరిగి "ఒరే విశ్వం. నీ సెలక్షన్ ది బెస్ట్‌రా. నీ బెటర్ ఆఫ్ కాదు. బెస్ట్ ఆఫ్ ఎలాగా ఉంది మా చెల్లాయి" అతని మాటలకు నవ్వుతూ గీత వంక చూశాడు విశ్వం. "ఎంత నటనం" కష్టంగా అనుకుంది గీత. "ఏమ్మిత్రా ఎప్పుడేనా. నిన్ను పరిచయం చేయడమనుందా లేకపోతే స్వయంపరిచయం చేసుకోనా" అంటూ నవ్వుతూ మాట్లాడుతున్న అతన్ని ఆశ్చర్యంగా చూస్తోంది గీత. "అబ్బబ్బ! మరీ అంత ఉలికొస్తే ఎట్లాగేనురా బాబూ! మొదట్నుంచీ నీకంతా తొందరే! ఇప్పుడేగా తనొచ్చింది. ఇంతలోనే నన్ను పొగిడేస్తే ఎలా. ఆ... మాడు నేనే! ఇతను నా ఫ్రెండ్ కృష్ణ... రాధాకృష్ణ" కొంటెగా చూస్తూ 'రాధ'ని ఒత్తి పలుకుతూ ...ఈరోజు మనకతిథి. నీ ...మాకు మరి" అంటూ నవ్వేశాడు.

...

...ఉంది, బాడీయు నాకు ...అంటున్న ...ప్రియుత్వం కోసం ...గీత. "గీతా డియర్" గోముగా పిలిచిన భర్తను క్రీగంట చూసింది గీత. ఒక్కరోజు విరహంలో వేగిపోయిన భర్తను చూస్తుంటే ఆమెలో సంతోషం పట్టి పీడిస్తోంది. ...అంది.

"సారీ గీతా, ఎక్స్‌ప్లెయిన్ చేయాలి కాదు. ...'రాధ' పేరును అమ్మాయిగా భావించావో నాలో ఒక చిలిపి ఆలోచన కలిగింది. అందుకే ఉత్తరాన్ని దాచి, నిను సస్పెన్స్ క్రియేట్ చేసి, నేను కూడా నా రహస్యం ఏదో నీకు తెలిసిపోయిందన్న పోజుపెట్టి, నిన్ను కొంచెం బాధపెట్టాను. సారీ డియర్" మెల్లగా ప్రక్కకి జరుగుతూ అన్నాడు విశ్వం.

"చాలండి! నాకు చెవిలో పువ్వు పెట్టాలని చూడకండి. నేనా ఉత్తరం చదివాను. ఇప్పట్లో రానని వ్రాసి, సాయంత్రానికే ఊడిపడ్డాడా మీ మిత్రుడు" వ్యంగ్యాన్ని జోడించి, ఎద్దేవా చేసింది గీత. "గీతా డార్లింగ్ నీవా ఉత్తరం చదవాలనే నీక్కనపడేలా ఉంచాను. నిన్నేడిపించాలనుకున్నాను గాని రాత్రి నీ బాధ చూళ్ళేకపోయాను. ఆఫీసుకు సెలవుపెట్ట వాణ్ణి బతిమాలి తీసుకొచ్చాను. నన్ను నమ్ము గీతా నీ మీద ఒట్టు".

............

"నిజం డియర్. కావాలంటే వాడు నేను తీయించుకున్న ఫోటోలు చూపిస్తాను. నీకు దూరంగా ఉండలేని ఈ అభాగ్యుడ్ని కరుణించవా డియర్" అతని గొంతులోని ఆర్ద్రతని, కళ్ళల్లోని నిజాయితీని గీత గుండె గుర్తించింది.

"మిమ్మల్ని కాకపోతే ఇంకెవర్ని నమ్ముతానండీ. నిన్నటి నుంచీ నా మనస్సెంత రంపపుకోత ననుభవించిందో తెలుసా. ఇతరులతో పంచుకోలేని దీ బంధం. అలాగే మనం తెంచుకోలేని పవిత్ర బంధమిది. మీరు వావారు కారేమోననే బెంగ, మీ హృదయంలో మరొక స్త్రీకి స్థానముందనే ఆలోచన నన్ను పిచ్చిదాన్ని చేశాయి. ఈ ఒక్కరోజే నాకొక యుగంలా భయంకరంగా గడిచింది. ఎప్పటికీ నాకు మీరు, మీకు నేనే. మన మధ్య మరొకరికి తావులేదు. అది నేను భరించలేను" ఆవేశం, ఆవేదన ధ్వనించాయామె గొంతులో.

"నో..నో.. డియర్. అలాంటివి నాక్కూడదరా."

"ఏం..." మురిపెంగా చూసింది గీత.

"ఎందుకంటే... ఏడాదిలోగా మన మధ్య బాబుండాలి అమ్మాయిగారూ" అల్లరిగా అంటున్న విశ్వం పెదవుల్ని సుతారంగా చేత్తో మూస్తూ "ఛీ..పో..అల్లరి..." అంటూ సిగ్గుతో గువ్వలా అతని గుండెల్లో ఒదిగిపోయింది గీత ఆనందంగా.

డా. ఎన్. శ్రీవల్లి